## ప్రకృతి వ్యవసాయం లో "పీఎండీఎస్" ప్రధానం: డిపియం శ్రీనివాసులు





**ప్యాపిలి,మార్చి18.అక్షర టైమ్స్:-** మండలంలోని కలచట్ల గ్రామంలో "భూమిని ఎల్లప్పుడూ సజీవ వేరు వ్యవస్థతో కప్పబడి ఉండేలా చేసే పీఎండీఎస్ (ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్) ప్రక్రియ" ను బుధవారం రోజున చేపట్టారు. ప్యాపిలి మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, కలచట్ల గ్రామానికి చెందిన గిరి అనే రైతు 4 ఎకరాల పొలంలో రైతు తో కలిసి 22 రకాల విత్తనాలను బీజామృతంతో విత్తనశుద్ధి చేసి, ఘన జీవామృతంతో కలిపి పొలం లో వెదజల్లారు. పీఎండీఎస్ అనేది ప్రధాన పంటకు ముందు 20--30 రకాల వివిధ పంటల విత్తనాలను కలిపి వెదజల్లి భూమిని ఎల్లప్పుడూ సజీవ వేరు వ్యవస్థతో కప్పబడి ఉండేలా చేసే ప్రక్రియ. ఈ విధానం ద్వారా భూమి 365 రోజులు పంటలతో కప్పబడి ఉండటం సాధ్యమవుతుంది. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఈ పద్ధతిని నవధాన్యాల సాగుగా కూడా పిలుస్తున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు, అదనపు డీపీఎం అబ్దుల్ సలాం ఆర్యస్కే అసిస్టెంట్ పుష్ప జోషిత, ఎంఎంటీఎల్ భీమేష్ ఎన్ఎఫ్ఏ రామకృష్ణ హాజరై పీఎండీఎస్ విత్తనం ప్రక్రియను పరిశీలించారు.ప్రకృతి వ్యవసాయంలో ఈ విధానం భూసారాన్ని పెంపొందించడంలో, పంటల వైవిధ్యాన్ని ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. మండల ఎఫ్ఎమ్‌టిలు, ఐసీఆర్పీలు, రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ విధమైన కార్యక్రమాలు గ్రామ స్థాయిలో ప్రకృతి వ్యవసాయం విస్తరణకు దోహదపడుతున్నాయని అధికారులు పేర్కొన్నారు.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
కర్నూలు, నంద్యాల జిల్లా
వైయస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లా

## దివ్యాంగులతో కలిసి భోజనం చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్

- నంద్యాల కలెక్టరేట్ ప్రాంగణంలో ఆత్మీయ కలయిక
- దివ్యాంగుల సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రి ఫరూక్





**నంద్యాల,మార్చి18.అక్షర టైమ్స్:** దివ్యాంగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపిస్తున్న ఆదరణకు, మమకారానికి నేడు నంద్యాల కలెక్టరేట్ సాక్ష్యంగా నిలిచింది. 'దివ్యాంగ శక్తి' ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రారంభించిన అనంతరం, రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో దివ్యాంగులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. మంత్రి ఫరూక్ స్వయంగా దివ్యాంగుల మధ్య కూర్చుని, వారితో కలిసి భోజనం చేస్తూ ఆత్మీయంగా మాట్లాడారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలు వారికి అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. భోజన సమయంలో దివ్యాంగులు తమ ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకురాగా, వాటిని సానుకూలంగా విన్న ఆయన, తక్షణమే పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని భరోసా ఇచ్చారు. భోజనం అనంతరం మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఈ రోజు మీ అందరితో కలిసి కూర్చుని భోజనం చేయడం నాకు ఎంతో తృప్తినిచ్చిందని . మిమ్మల్ని దివ్యాంగులుగా చూడటం లేదు, నా కుటుంబ సభ్యులుగా భావిస్తున్నానని అన్నారు . మీ చిరునవ్వులే మా ప్రభుత్వానికి అసలైన బలం." అని తెలిపారు. భోజన సమయంలో మీరు నా దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను నేను స్వయంగా నోట్ చేసుకున్నానని . వీటన్నింటినీ తక్షణమే పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించానని తెలిపారు . అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామన్నారు. ఇప్పటివరకు ప్రయాణం కోసం మీరు ఇబ్బందులు పడేవారు. కానీ ఇప్పుడు 'దివ్యాంగ శక్తి' పథకం ద్వారా మీరు ఎక్కడికైనా ఉచితంగా వెళ్లవచ్చు అని . ఇది కేవలం పథకం కాదు, మీ ఆత్మగౌరవ ప్రయాణం." అని తెలిపారు శారీరక వైకల్యం మీ ప్రతిభకు అడ్డంకి కాకూడదని . విద్య, ఉపాధి రంగాల్లో మీరు రాణించేలా ప్రభుత్వం అన్ని రకాల మద్దతు ఇస్తుందని . మీలో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడమే మా సంకల్పం అన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో మాది సంక్షేమ పాలన అని, వివక్ష లేని సమాజాన్ని నిర్మించడమే మా ధ్యేయం." అన్నారు మంత్రి ఫరూక్ ప్రోటోకాల్ పక్కన పెట్టి తమతో కలిసి సామాన్యుడిలా భోజనం చేయడం పట్ల దివ్యాంగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఆత్మీయ భోజన కార్యక్రమంలో నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, మున్సిపల్ కమిషనర్ శేషన్న, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, రజియా సుల్తానా, దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ఇతర రెవెన్యూ మరియు ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల కు ప్రయాణ సౌలభ్యము కొరకు ఫ్రీ బస్ ప్రారంభోత్సవం చేసిన కలెక్టర్ సిరి





**కర్నూల్,మార్చి18.అక్షర టైమ్స్:-** రాష్ట్రంలోని దివ్యాంగులకు సౌకర్యంతమైన ప్రయాణం కల్పించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా గుడిసి ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ. ఇకపై దివ్యాంగులకు ప్రభుత్వం బస్సులో ఉచితంగా ప్రయాణించే అవకాశం రాష్ట్రప్రభుత్వం కల్పించిందిని తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా విద్య,ఉపాధి, వైద్యం వంటి అవసరాల కోసం వెళ్లే దివ్యాంగులకు ఎంతో ఉపశపనం కలిగిస్తున్నదని తెలిపారు.అర్హత కలిగిన దివ్యాంగులకు గుర్తింపు కార్డు ఆధారంగా ఈ సౌకర్యం కల్పించబడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని దివ్యాంగులు, వారి కుటుంబ సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇది వారి సామాజిక ఆర్థిక అభివృద్ధి కి దోహదపడుతుందని కొనియాడారు. ఈ సందర్భంగా దివ్యాంగులతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, ప్రభుత్వం తరపున మరింత సహాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో ఆర్ ఎం చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బొందలీ చైర్మన్ విక్రమ్ సింగ్, దివ్యాంగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లప్ప,డైరెక్టర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- 'దివ్యాంగ శక్తి' ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్





**నంద్యాల,మార్చి18.అక్షర టైమ్స్:-** దివ్యాంగులు సమాజంలో ఆత్మగౌరవంతో, సమాన అవకాశాలతో జీవించాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇంద్రధనుస్సు' కార్యక్రమంలో భాగంగా 'దివ్యాంగ శక్తి' (ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం) పథకాన్ని స్థానిక నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం మంత్రి ఫరూక్ దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ రాష్ట్రవ్యాప్తంగా ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు 100% ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం ద్వారా వారిపై ఆర్థిక భారాన్ని తగ్గించడమే కాకుండా, వారు స్వేచ్ఛగా తిరిగేలా ప్రభుత్వం భరోసా ఇస్తోందని తెలిపారు . ఈ పథకం ద్వారా దివ్యాంగులు విద్య, ఉపాధి, మరియు ఆరోగ్య అవసరాల కోసం ఎక్కడికైనా సులభంగా వెళ్లవచ్చు అని ఇది వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని అన్నారు . ఏ ఒక్క పౌరుడు వివక్షకు గురికాకూడదనే లక్ష్యంతో, అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్న ముఖ్యమంత్రి సంకల్పానికి ఈ కార్యక్రమమే నిదర్శనం అన్నారు. అనంతరం మంత్రి ఫరూక్ లబ్ధిదారులతో నేరుగా ముఖాముఖి నిర్వహించి, పథకం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. 10వ తరగతి పరీక్షల దృష్ట్యా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ అంతరాయం లేని మార్గాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , రజియా సుల్తానా, నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాజ్, నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, రమణయ్య స్థానిక క్లస్టర్ మరియు యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, ఏపీఎస్ఆర్టీసీ, రెవెన్యూ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో దివ్యాంగ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## డోన్ డివిజన్ లో విత్తన గుళికల తయారీతో పియండిఎస్ పంట ప్రారంభం





**డోన్,మార్చి18.అక్షర టైమ్స్:-** డోన్ మండలం వెంకటాపురం క్లస్టర్ పరిధిలోని అబ్బీరెడ్డి పల్లె గ్రామంలో ప్రకృతి వ్యవసాయం ఆధ్వర్యంలో విత్తన గుళికలు (ావవస దీుశ్రీశ్రీం) తయారీ మరియు ావీణా (ాతీవ-వీశీఅంశీశీఅ ణతీఎ ాశీఒఱఅస్త్ర) పంట విత్తడం కార్యక్రమం ద్వారా క్లస్టర్ ఇంచార్జి లోకేష్ ఆధ్వర్యంలో రైతు సుంకన్న వ్యవసాయ భూమిలో 30 రకాల విత్తనాలతో విత్తన గుళికలు తయారు చేసి పి యం డి ఎస్ పంటను విత్తడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసులు విత్తన గుళికల ప్రాముఖ్యత, పి యం డి ఎస్ పద్ధతి ప్రయోజనాలు, తక్కువ ఖర్చుతో సహజ వ్యవసాయం ద్వారా అధిక దిగుబడులు సాధించే అవకాశాలు, నేల ఆరోగ్యం పరిరక్షణ మరియు జీవ వైవిధ్యం పెంపుపై మరియు వర్షాధార ప్రాంతాల్లో ముందస్తుగా విత్తడం ద్వారా మొలకలు మెరుగ్గా రావడం, నేల తేమ సంరక్షణ, పంట స్థిరత్వం పెరగడం వంటి ప్రయోజనాలను రైతులకు వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిపిఎం అబ్దుల్ సలాం, రామకృష్ణ ఎన్ ఎఫ్ ఎ , ఎంటీ రామాంజినేయులు, ఎఫ్ఎంటి లు, వివో ఏ , ఐసిఆర్పి లు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ప్రముఖులకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన జమాఆతె ఇస్లామీ హింద్




**నంద్యాల,మార్చి18.అక్షర టైమ్స్:** ప్రతి తెలుగు నూతన సంవత్సరం ఉగాదిని ఆహ్వానిస్తు రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖులను కలిసి జమాఅతె ఇస్లామీ హింద్ శుభాకాంక్షలు తెలుపటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో నంద్యాల జేఐహెచ్ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో "శ్రీ పరాభవ" నామ సంవత్సర ఉగాది గ్రీటింగ్ కార్డ్స్ ను నంద్యాల అధ్యక్షులు అబ్దుల్ సమద్ ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా సమద్ దేశవిదేశాలలో, తెలుగు రాష్ట్రాలలో మరి ముఖ్యంగా నంద్యాల వాసులకు " శ్రీ పరాభవ" నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. కాలం అమూల్యమైన ధనం, జీవితం అంతకన్నా విలువైన వనం అని నందన వనం లాంటి ఈ దేశాన్ని ప్రేమిస్తూ, కాపాడుకుంటూ " శ్రీ పరాభవ" నామ సంవత్సరాన్ని శుభ సంకల్పంతో ఆహ్వానిస్తున్నామన్నారు. అనంతరం నంద్యాల తహశీల్దార్ శ్రీనివాసులు ని, మాజి ఎంఎల్ శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, తాతిరెడ్డి తులసీ రెడ్డి, ఏపి మార్క్ ఫెడ్ డైరెక్టర్,ప్రముఖ వైశ్య నాయకులు కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు సుబ్బ గురుమూర్తి,చింతల మోహన్ రావు, రాష్ట్ర కాంగ్రేస్ కార్యదర్శి ప్రముఖ న్యాయవాది రావినూతల దుర్గా ప్రసాద్, తాలుకా పోలీస్ స్టేషన్ ఎస్సై ని తదితర పుర ప్రముఖులను, మీడియా సోదరులను, వ్యాపారస్తులను కలిసి గ్రీటింగ్ కార్డులు, గీటురాయి పత్రికా ఇస్తూ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖులు స్పందిస్తూ ఇది మంచి సాంప్రదాయమని, హిందూ ముస్లిం ఐక్యతకు ప్రతీకగా నిలిచే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించే జమాతె ఇస్లామి సేవలు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో హాఫీజ్ షోయబ్ జమా, వరంగల్ సలీం, ముహమ్మద్ షఫీ, ముహమ్మద్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు. ఇంకా రెండు మూడు రోజులు ప్రజలకు వ్యక్తిగతంగా కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలుపుతాయి సమద్ తెలిపారు.

## సన్మాన కార్యక్రమంలో మాజీ మంత్రి బుగ్గన





**డోన్,మార్చి18.అక్షర టైమ్స్:-** రాష్ట్ర మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి 8వ వార్డు మాజీ కౌన్సిలర్ డి.మౌలాబి ఇటీవల మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు తమ పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి, మాజీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, మున్సిపల్ మాజీ చైర్మన్ సప్తశైల రాజేష్ , మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్ ,మాజీ ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ చిన్న కేశవయ్య గౌడ్ , పట్టణ అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి ,సీనియర్ న్యాయవాది నాగభూషణ్ రెడ్డి ,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రామచంద్రుడు ,మాజీ కౌన్సిలర్లు,మాజీ కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో దివ్యాంగులకు గౌరవం

- దివ్యాంగ శక్తి పథకంతో భాగంగా అధికారులతో కలిసి జెండా ఊపి ఉచిత బస్ ను ప్రారంభించిన
- నియోజకవర్గం టీడీపీ మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి
- రాష్ట్ర టీడీపీ యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి







**రైల్వే కోడూరు,మార్చి18.అక్షర టైమ్స్:-** కూటమి పాలనలో దివ్యాంగులకు గౌరవం ఉచిత ప్రయాణంతో నూతన ఆశలకు శ్రీకారం కూటమి సంకల్పం దివ్యాంగ శక్తి పథకంతో ప్రతి దివ్యాంగుడికి సౌకర్యం దివ్యాంగ శక్తి పథకంతో భాగంగా అధికారులతో కలిసి జెండా ఊపి ఉచిత బస్ ను ప్రారంభించిన నియోజకవర్గం టీడీపీ మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి మరియు రాష్ట్ర టీడీపీ యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి వికలాంగులతో కలిసి కోడూరు ఎంపీడీఓ ఆఫీస్ నుంచి ముక్కవారిపల్లి బస్ స్టాప్ వరకు ప్రయాణించి వారికి మద్దతు తెలిపిన నియోజకవర్గం టీడీపీ మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి మరియు రాష్ట్ర టీడీపీ యువనేత యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి దివ్యాంగ శక్తి పథకం తో దివ్యాంగుల సంక్షేమానికి నాంది పలికిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి లోకేష్ తాజాగా కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి అంకితభావంతో మరో మంచి కార్యక్రమం చేపట్టబడింది. ఈ నేపథ్యంలో దివ్యాంగ శక్తి పథకం కింద వికలాంగులకు ఉచిత ప్రయాణ సదుపాయం అందించేందుకు రైల్వే కోడూరు నియోజకవర్గం లో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి వరలక్ష్మి యువనేత ముక్కా సాయి వికాస్ జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం వారు స్వయంగా వికలాంగులతో కలిసి కోడూరు ఎంపీడీఓ ఆఫీస్ నుంచి ముక్కవారిపల్లి బస్ స్టాప్ వరకు ప్రయాణించి, వారికి మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా దివ్యాంగుల పట్ల తమ అనురాగాన్ని వ్యక్తం చేస్తూ వారికి భోజనాలను స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమం ద్వారా దివ్యాంగుల పట్ల సామాజిక బాధ్యతను గుర్తు చేస్తూ, వారికి అవసరమైన సహాయం అందించాలనే సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో , ఎన్డిఏ కూటమి నేతలు, ప్రజలు పాల్గొన్నారు.

## వికలాంగులకు ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభోత్సవంలో పాల్గొన్న కూటమి నాయకులు



**మంత్రాలయం,మార్చి18.అక్షర టైమ్స్:-** మంత్రాలయం ఆర్టీసీ బస్టాండ్ లో బుధవారం దివ్యాంగుల( వికలాంగుల) కొరకు ఉచిత ప్రయాణం చేయుటకు ఉచిత బస్సు సౌకర్యము ప్రారంభోత్సవంలో పాల్గొన్న కూటమి నాయకులు. తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి, జనసేన పార్టీ ఇంచార్జ్ వాల్మీకి బి లక్ష్మన్న, బిజెపి ఇన్చార్జ్ ఎన్ విష్ణువర్ధన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడమైనది. ఈ సందర్భంగా కూటమినాయకులు ఎన రాఘవేందర్ రెడ్డి , వాల్మీకి లక్ష్మన్న, ఎన్ విష్ణువర్ధన్ రెడ్డివారు మాట్లాడుతూ. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికలప్పుడు ఇచ్చిన వాగ్దానలే కాకుండా మరియు ప్రజల కొరకు అనేక సంక్షేమ పథకాల కార్యక్రమాలు అమలు చేస్తూ. ఇందులో భాగంగానే ఈరోజు దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభోత్సవం చేయడమైనదిని తెలిపారు. ఈ కార్యక్రమంలోతెలుగుదేశం పార్టీ నాయకులుసురేష్ నాయుడు, టిప్పు సుల్తాన్, వెంకటపతి రాజు, చావడి వెంకటేష్, బసలదొడ్డి ఈరన్న, పల్లిపాడు రామిరెడ్డి, ఎన్ రాకేష్ రెడ్డి, నాడిగిన అయ్యన్న, వరదరాజులు, వెంకటేష్, పంచాయతీ సెక్రెటరీ ఉపేంద్ర,ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న మీకోసం వారోత్సవాలు పాల్గొన్న టిడిపి సిద్ధార్థ నాయుడు




**ఆదోని,మార్చి18.అక్షర టైమ్స్:–** ఆదోని మండల పరిధిలో మంత్రికి గ్రామాల్లో టిడిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు "రైతన్న - మీకోసం వారోత్సవాలు పాల్గొన్న సిద్ధార్థ నాయుడు డోర్ టు డోర్ అన్నదాత సుఖీభవ" కార్యక్రమంలో భాగంగా టిడిపి సిద్ధార్థ నాయకుడు మాట్లాడుతూ. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ రైతు సమస్యలు అడిగి తెలుసుకుంటూ. రైతుల ఇంటింటికి వెళ్లి వారిని కలిసి ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి రైతుకు ప్రభుత్వ పథకాల ప్రయోజనం చేకూర్చాలని. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే రైతులకు కరపత్రాలను అందజేసి, ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఈ సంవత్సరానికి వ్యవసాయ ఖర్చుల కోసం ప్రభుత్వం అందిస్తున్న రూ.20,000 ఆర్థిక సహాయం గురించి గ్రామస్థులకు, రైతులకు వివరించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై సిద్ధార్థ నాయుడు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు తెలుగుదేశం నాయకులు రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్ రామకృష్ణ, మండల అధ్యక్షులు శివప్ప, రంగన్న, లక్ష్మీనారాయణ, జిందా శంకర్, ఎక్స్ కౌన్సిల్ అంజి, సదుల్లా, గిడ్డయ్య, శంకర్, మాంత్రికి రాము, పెద్ద గిడ్డయ్య, గిడ్డయ్య, రామంజి, క్లస్టర్లు, యూనిట్లు బూత్ కన్వీనర్లు, రాష్ట్ర, పార్లమెంట్ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# గ్రామపంచాయతీలకు స్వచ్ఛ రథాలను పంపిని చేసిన ప్రజా ప్రతినిధులు

- ఎంపీపీ వీరనారాయణరెడ్డి
- మండల టిడిపి అధ్యక్షులు సుబ్బారెడ్డి
- జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి
- ఎస్సార్ శ్రీనివాసులురెడ్డి మరియు సాంబశివారెడ్డి
- మండల ఎంపీడీవో వై.రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో




**బ్రహ్మంగారిమఠం,మార్చి18అక్షర టైమ్స్:–** బ్రహ్మంగారిమఠం మండలంలోని గ్రామపంచాయతీలకు మరియు పంచాయతీ లోని స్వీపర్లకు ఆటోరిక్షాను అలాగే చెత్తను సేకరించుటకు ప్లాస్టిక్ బకెట్లను బుధవారం మండల ఎంపీపీ వీరనారాయణరెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు సుబ్బారెడ్డి,జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, గొడ్లవీడు సర్పంచ్ చెన్న కృష్ణారెడ్డి, ఎస్సార్ శ్రీనివాసులురెడ్డి, సాంబశివారెడ్డి, మండల ఎంపీడీవో వై.రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జెండా ఊపి చెత్త సేకరించు రిక్షాలను అందించారు. అలాగే స్వచ్ఛ రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు.ఈ స్వచ్ఛ రథము మండలంలోని గ్రామాలలో తిరిగి, పనికి రాని ఇనుము, ప్లాస్టిక్,పాత పుస్తకాలు తదితర వస్తువులను సేకరించి రథంలో ఉన్న మనకు కావలసిన వస్తువులను తీసుకొనవచ్చని ఎంపీడీవో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు నరసింహ గౌడ్,పూజ శివయ్య, పెరుగు నాగేంద్ర, రామాంజనేయులు, చంద్ర తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్యాస్ ఏజెన్సీలతో సమావేశం నిర్వహించిన ఆర్డీఓ చంద్ర మోహన్




**బద్వేల్,మార్చి18.అక్షర టైమ్స్:–** బద్వేల్ ఆర్డీవో కార్యాలయంలో బుధవారం గ్యాస్ ఏజెన్సీలతో బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్పిజి సిలిండర్ లకు స్పాట్ బుకింగ్ అనుమతించబడవన్నారు. ఎల్పిజి సిలిండర్ లను ఓ.టి.పి ఆధారంగా బుకింగ్ చేయాలన్నారు.ఎల్పిజి సిలిండర్ ముందుగా అందజేసే విధానం (ఫిఫో) ఆధారంగా చేయాలన్నారు.ఎల్పిజి పంపిణి సంస్థలు తప్పనిసరిగా స్టాక్ బోర్డును ప్రదర్శించాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే ఎల్పిజి సిలిండర్ సరఫరా చేయాలన్నారు. వినియోగదారుల నుంచి అదనపు డెలివరీ చార్జీలను వసూలు చేయకూడదన్నారు.డెలివరీ చార్జీలను వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.గ్యాస్ బుకింగ్, మరియు ఏదైనా సమస్యలు ఉన్న ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 8979089263 కు ఫిర్యాదు చేయాలన్నారు. ప్రజలు ఖాళీ ఎల్పిజి సిలిండర్ ఉంటేనే మాత్రమే రిజిస్టర్ మొబైల్ నెంబర్ బుకింగ్ కొరకు కింద తెలిపిన విధముంగా బుక్ చేసుకోవలెనన్నారు. ఐవిఆర్ఎస్ ద్వారా బుకింగ్. ఐఓసీయల్ -7718955555, బిపిసిఎల్ - 7715013245 /7718012345 హెచ్పిసిఎల్ -8888823456, మిస్డ్ కాల్స్ ద్వారా బుకింగ్ .. ఐఓసీయల్-8454955555 బిపిసిఎల్-7710955555 హెచ్పిసిఎల్-9493602222 ళి9:00 జూఎ, 18/3/20268 ం91 83339 79192:

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- కడప డీసీసీబి చైర్మన్ ఎం.సూర్యనారాయణ రెడ్డి




**బద్వేల్,మార్చి18.అక్షర టైమ్స్:–** ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని కడప డీసీసీబి చైర్మన్ ఎం. సూర్యనారాయణ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న దివ్యాంగ శక్తి పథకం బద్వేల్ లో అట్టహాసంగా కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి,ఆర్డీవో చంద్రమోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఉగాది కానుకగా, రాష్ట్రంలోని 11.16 లక్షల దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే దివ్యాంగ శక్తి పథకాన్ని బుధవారం మంగళగిరిలో కూటమి ప్రభుత్వం ప్రారంభించిందన్నారు.ఇప్పటి వరకు కేవలం 4 వర్గాల దివ్యాంగులకు మాత్రమే ఉచిత ప్రయాణ సౌకర్యం ఉండేదని, ఇకపై 21 వర్గాల దివ్యాంగులకు ఈ సౌకర్యాన్ని కూటమి ప్రభుత్వం విస్తరించిందన్నారు.శారీరక-మానసిక దివ్యాంగులు, ఆటిజం, నాడీ సంబంధ వ్యాధులు, పార్కిన్సన్స్, తలసేమియా, హీమోఫిలియా, సికిల్ సెల్ వంటి వ్యాధిగ్రస్తులకు ఈ పథకంతో భరోసా కలుగుతుందన్నారు. ప్రస్తుతం 1.71 లక్షల దివ్యాంగులకు లబ్ధి చేకూరుతుందన్నారు. దివ్యాంగ శక్తి పథకం ద్వారా 12.76 లక్షల మంది దివ్యాంగులు, సహాయకులకు లబ్ది చేకురనుందన్నారు. దివ్యాంగులకు సహయకులుగా వచ్చే వారికి 50 శాతం టిక్కెట్ రాయితీ ఇవ్వనున్నారని తెలియజేశారు.దివ్యాంగులతో పాటు డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ బస్సులో జిల్లా సరిహద్దు ప్రాంతం పిపి కుంట వరకు ప్రయాణం చేశారు.ఈ కార్యక్రమం లో ఆర్టీసీ డిఎం,అధికారులు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాగిరెడ్డి జనార్దన్ రెడ్డి ని పరామర్శించిన డిసిసి బ్యాంక్ చైర్మన్



**బద్వేల్,మార్చి18.అక్షర టైమ్స్:–** బద్వేలు టౌన్ 25వ వార్డు టీడీపీ ఇంచార్జి నాగిరెడ్డి జనార్దన్ రెడ్డి కి కాలుకు శస్త్ర చికిత్స జరిగి విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న కడప డిసిసి బ్యాంకు చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా జనార్దన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.త్వరలోనే పూర్తిగా కోలుకుని ప్రజా సేవలో మళ్లీ చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్, చెరుకూరి రవికుమార్, అట్లూరు మండల ఇంచార్జి ఎంపీపీ పోతిరెడ్డి రెడ్డయ్య, బద్వేలు మున్సిపాలిటీ టౌన్ మాజీ అధ్యక్షుడు కొంకుల రాంబాబు, పాలకొల్లు రాజా శేఖర రెడ్డి, ప్రహ్లాదు రెడ్డి, బాలి రెడ్డి, కల్లూరి దుగ్గిరెడ్డి, బోవిళ్ళ నరసింహ రెడ్డి, గోపి రెడ్డి, కొంకుల వెంకట రమణ, గురు ప్రసాద్ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, వెంకట సుబ్బయ్య, రామకృష్ణ రెడ్డి, రఘురామి రెడ్డి తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి




**బద్వేల్,మార్చి18.అక్షర టైమ్స్:–** రంజాన్ పండుగను ప్రశాంతంగా, సామరస్య వాతావరణంలో జరుపుకోవాలని బద్వేల్ ఆర్.డి. వో చంద్రమోహన్, మైదుకూరు డి.యస్.పి రాజేంద్రప్రసాద్ తెలిపారు.బుధవారం బద్వేల్ పట్టణం లోని ఆర్డీఓ కార్యాలయం లో వివిధ శాఖల అధికారులు, శాంతి కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్.డి. వో చంద్రమోహన్, మైదుకూరు డి.యస్.పి రాజేంద్రప్రసాద్ లు మాట్లాడుతూ రంజాన్ పండుగను సోదరభావంతో శాంతి భద్రతలకు భంగం కలగకుండా జరుపుకోవాలన్నారు. ప్రార్థనా స్థలాల వద్ద తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ వంటి మౌలిక సదుపాయాలను సంబంధిత శాఖలు సమన్వయంతో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్ శాఖ అధికారులు పండుగ రోజుల్లో ప్రత్యేక బందోబస్తు, ట్రాఫిక్ నిర్వహణ చర్యలు చేపట్టాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఆస్తి పన్ను పై 50% వడ్డీ మినహాయింపు

- మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి




**బద్వేల్,మార్చి18.అక్షర టైమ్స్:** ఆస్తి పన్ను పై ప్రభుత్వం ప్రకటించిన 50% వడ్డీ మినహాయింపు అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి తెలిపారు. బుధవారం పన్నుల వసూళ్ల కార్యక్రమంలో మునిసిపల్ రెవిన్యూ సిబ్బందితో కలిసి మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ బద్వేల్ పురపాలక సంఘం పరిధిలో ఆస్తి పన్ను, నీటి బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, బకాయిదారులతో మాట్లాడి వెంటనే పన్నులు చెల్లించాలన్నారు.ఈ అవకాశం మార్చి 31, 2026 వరకు మాత్రమే అందుబాటులో ఉన్నందున, పట్టణ ప్రజలు తమ ఆస్తి పన్ను బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు.

# శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర ఆశీస్సులతో ప్రతినెల అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమం




**నంద్యాల,మార్చి18.అక్షర టైమ్స్:–** నంద్యాల బస్టాండ్ ఆర్టీసీ దగ్గర ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ప్రక్కన ఉన్న చౌడేశ్వరి అమ్మవారి గుడి దగ్గర ప్రతి అమావాస్యకు ఓం శరవణ. బావ సేవ ట్రస్ట్. ఆధ్వర్యంలో.భోజనం కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది.సురేష్ ఆధ్వర్యంలో శ్రీవల్లి సుబ్రహ్మణ్యం ఆశీస్సులతో ప్రతి నెల అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం దృఢ సంకల్పంతో భక్తిశ్రద్ధలతో వారి మిత్రబృందం సహకారంతో ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడమైనది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎక్స్ కౌన్సిలర్ కన్నమ్మ. న్యూ బాట మహేష్. ప్రదీప్ మెట్రో సెల్ పాయింట్. సీఎం నారాయణ. నందవరం గణ మద్దిలేటి,బయటిపేట చిరంజీవి, బిల్లాలాపురం రాజు. పీఎం అశోక్. గద్వాల మహానంది. గద్వాల సుబ్బు. చౌడేశ్వరి దేవస్థానం కమిటీ సభ్యులు ధర్మకర్త.శ్రీనివాస్ . పి వాసు. ఆది తదితరు ఈ కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొనడం అయినది.

# బద్వేల్ మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా ఆర్డీవో చంద్రమోహన్



**బద్వేల్,మార్చి18.అక్షర టైమ్స్:–** బద్వేల్ పురపాలక సంఘం ప్రత్యేక అధికారిగా బద్వేల్ ఆర్డీఓ చంద్రమోహన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆర్డీఓ చంద్రమోహన్ ని మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి మరియు మునిసిపల్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం, పురపాలక సంఘం పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య నిర్వహణ, వీధిలైట్లు, నీటి సరఫరా, మురుగునీటి పారుదల తదితర అంశాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధి కోసం సిబ్బంది సమన్వయంతో పని చేయాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# శ్రీ శాంతినికేతన్ హై స్కూల్ నందు ముందస్తు ఉగాది మరియు రంజాన్ పండుగ వేడుకలు



**పుల్లంపేట,మార్చి18.అక్షర టైమ్స్:–** శ్రీ శాంతినికేతన్ హై స్కూల్ నందు ముందస్తు ఉగాది మరియు రంజాన్ పండుగ సందర్భముగా ముందస్తుగా అంగరంగ వైభవంగా రంజాన్ వేడుకలు నిర్వహించారు మరియు ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల రుచులతో కూడిన ఆహార పదార్థాలను తయారు చేసి ప్రదర్శించారు అదేవిధంగా మహిళా టీచర్లు వివిధ రకాల పిండివంటలతో అందరినీ ఆకర్షించారు. కొత్త తెలుగు సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ పూజా కార్యక్రమాలు నిర్వహించి అందరికీ ఉగాది పచ్చడిని పంచిపెట్టారు మరియు రంజాన్ సందర్భంగా ముస్లిం విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కాకతీయ జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ ప్రిన్సిపల్ పాల్గొన్నారు. బాగా రుచి కలిగి మంచి ఆహార పదార్థాన్ని తయారు చేసిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. శాంతినికేతన్ స్కూల్ కరస్పాండెంట్ అవ్వారు శ్రీనివాసులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందర్నీ ఉత్సాహపరిచారు.


# నూరే జహారాభి మసీదులో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాష్ట్ర టీడీపీ యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి




**రైల్వే కోడూరు,మార్చి18.అక్షర టైమ్స్:–** రైల్వే కోడూరు మండలం,రాఘవరాజు పురం బొజ్జ వారిపల్లి రోడ్డు ఆవరణలో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరుల అహ్వానం మేరకు నూరే జహారాభి మసీదు నందు ఇఫ్తారు విందు కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి కుమారుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో షావలి, షాన్ భాష, ఇంతియాజ్ మను, ఎన్డిఎ కూటమి నేతలు పాల్గొన్నారు.

## ఫోన్‌పే, గూగుల్‌పే, పేటీఎం యూజర్లకు

# గుడ్‌న్యూస్.. తగ్గనున్న టైమింగ్..




డిజిటల్ చెల్లింపుల రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన యూపీఐ, భారతదేశంలో దైనందిన జీవితంలో ఒక భాగంగా మారింది. నగదు రహిత లావాదేవీలను సులభతరం చేస్తూ, కోట్లాది మంది ప్రజల ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేసింది. ఇప్పుడు యూపీఐ వినియోగదారులకు మరో శుభవార్త. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తీసుకున్న తాజా నిర్ణయంతో, జూన్ 16 నుంచి యూపీఐ లావాదేవీలు మరింత వేగంగా, సమర్థవంతంగా జరగనున్నాయి. ఈ మార్పులు ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం వంటి ప్రముఖ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా లావాదేవీలు జరిపే వారికి ఎలాంటి ప్రయోజనాలు కల్పిస్తాయి, ఎన్‌పీసీఐ నిర్దేశించిన ఈ మార్పుల వివరాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం. దేశంలో డిజిటల్ చెల్లింపుల విప్లవానికి నాంది పలికిన యూపీఐ లావాదేవీలు ఇకపై మరింత వేగంగా జరగనున్నాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ) తీసుకున్న కీలక నిర్ణయంతో జూన్ 16 నుంచి ఈ మార్పులు అమలులోకి వస్తాయి. వినియోగదారులకు మెరుగైన అనుభూతిని అందించాలనే లక్ష్యంతో ఎన్‌పీసీఐ ఈ చర్యలు చేపట్టింది. యూపీఐ సేవలకు సంబంధించిన వివిధ ఏపీఐల ప్రతిస్పందన సమయాన్ని ఎన్‌పీసీఐ తగ్గించింది. నగదు రహిత లావాదేవీలతో భారతీయుల దైనందిన జీవితాన్ని యూపీఐ సులభతరం చేసింది. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఎన్‌పీసీఐ నిరంతరం కొత్త నిబంధనలు జారీ చేస్తూ ఉంటుంది. తాజా ఆదేశాల మేరకు జూన్ 16 కల్లా తమ వ్యవస్థలలో అవసరమైన మార్పులు చేసుకోవాలని ఎన్‌పీసీఐ తన సభ్యులను ఆదేశించింది. ఎన్‌పీసీఐ జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం, తరచుగా ఉపయోగించే యూపీఐ ఏపీఐలు లావాదేవీ స్థితిని తనిఖీ చేయటం, లావాదేవీ రద్దు (ట్రాన్సాక్షన్ రివర్సల్) వంటి వాటికి గతంలో ఉన్న 30 సెకన్ల ప్రతిస్పందన సమయాన్ని 10 సెకన్లకు తగ్గించారు. అడ్రస్ ధ్రువీకరణ (పే, కలెక్ట్) యూపీఐ ఏపీఐకి సంబంధించిన ప్రతిస్పందన సమయాన్ని కూడా 15 సెకన్ల నుంచి 10 సెకన్లకు కుదించారు. ఈ మార్పులు రెమిటర్ బ్యాంకులు, లబ్ధిదారుల బ్యాంకులు, ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం వంటి పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లకు (పీఎస్పీలు) లాభం చేకూర్చుతాయి. వేగవంతమైన ప్రతిస్పందన సమయాలతో, యూపీఐ వినియోగదారులు సులభంగా లావాదేవీలు పూర్తి చేయవచ్చు. ఫెయిలైన లావాదేవీలను రద్దు చేయటం, చెల్లింపుల స్థితిని తనిఖీ చేయటం వంటివి ఇప్పుడు కేవలం 10 సెకన్లలో పూర్తవుతాయి, ఇది గతంలో ఉన్న 30 సెకన్లతో పోలిస్తే గణనీయమైన మెరుగుదల. "పైన పేర్కొన్న సవరణలు వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరచటానికి ఉద్దేశించినవి. సవరించిన సమయాల్లో ప్రతిస్పందనలు జరిగేలా సభ్యులు తమ వ్యవస్థలలో అవసరమైన మార్పులు చేసుకోవాలి. భాగస్వామి చివరన ఏమైనా ఆధారపడటం ఉంటే, వర్తకుల స్థాయిలో ఏమైనా మార్పులు చేయాల్సి వస్తే, వాటిని కూడా తదనుగుణంగా చూసుకోవాలి" అని ఎన్‌పీసీఐ తన సర్క్యులర్‌లో పేర్కొంది.

## మీ కారు ఏసీ కూలింగ్ తగ్గుతోందా?

# ఈ పొరపాట్లు కావచ్చు.. ఇలా చేయండి



మీ కూలింగ్ వ్యవస్థ జీవితాన్ని పొడిగిస్తాయి. ఈ సాధారణ అలవాట్లను చేర్చడం ద్వారా మీరు మీ కారు ఏసీ మరింత సమర్థవంతంగా నడుస్తుందని నిర్ధారించుకోవచ్చు. ఇంధన ఖర్చులు, నిర్వహణను ఆదా చేస్తూ మిమ్మల్ని సౌకర్యవంతంగా ఉంచుకోవచ్చు. కారులో.. ఉష్ణోగ్రతలు పెరిగేకొద్దీ బాగా పనిచేసే కారు ఎయిర్ కండిషనర్ విలాసవంతమైనదిగా, అవసరమైనదిగా మారుతుంది. అయితే, చాలా మంది డ్రైవర్లు తెలియకుండానే తమ %ూజ% సామర్థ్యాన్ని తగ్గిస్తారు. దీనివల్ల ఇంధన వినియోగం పెరుగుతుంది. అలాగే తగినంత కూలింగ్ ఉండదు. కొన్ని సాధారణ పద్ధతులు దాని సామర్థ్యాన్ని గణనీయంగా మెరుగుపరుస్తాయి. ఇంధనాన్ని ఆదా చేస్తాయి. మీ కూలింగ్ వ్యవస్థ జీవితాన్ని పొడిగిస్తాయి. ఈ సాధారణ అలవాట్లను చేర్చడం ద్వారా మీరు మీ కారు ఏసీ మరింత సమర్థవంతంగా నడుస్తుందని నిర్ధారించుకోవచ్చు. ఇంధన ఖర్చులు, నిర్వహణను ఆదా చేస్తూ మిమ్మల్ని సౌకర్యవంతంగా ఉంచుకోవచ్చు. కారులో చల్లగా ఉండటానికి మీకు సహాయపడే సాధారణ చిట్కాల గురించి తెలుసుకుందాం. వేసవిలో మంచి ఎయిర్ కండిషనర్ లేకుండా కారులో ప్రయాణించడం కష్టంగా అనిపిస్తుంది. సంవత్సరంలో ఈ సమయంలో ఏసీ మిమ్మల్ని చల్లగా ఉంచడానికి మాత్రమే కాకుండా వేడి సంబంధిత అనారోగ్యాలను నివారించడానికి కూడా చాలా అవసరం. మీకు సహాయం చేయడానికి మీ కారు సామర్థ్యాన్ని పెంచడంలో మీకు సహాయపడే 5 చిట్కాల గురించి తెలుసుకుందాం. కారును నీడలో పార్క్ చేయండి: ఎప్పుడు కూడా కారును నీడలో పార్క్ చేయడం మంచిది. కానీ చెట్టు కింద, నీడతో కప్పి ఉండే ప్రదేశంలో పార్కింగ్ చేయడం వల్ల చాలా తేడా ఉంటుంది. ప్రత్యక్ష సూర్యకాంతిలో పార్క్ చేసిన కారు అంతర్గత ఉష్ణోగ్రతలు బయటి గాలి కంటే చాలా ఎక్కువగా ఉంటాయి. దీని వలన మీ ఏసీ కూల్ కావడానికి సమయం పడుతుంది. ప్రారంభించే ముందు వేడి గాలిని బయటకు పంపండి: మీరు ఆన్ చేసే ముందు మీ కారును వెంటిలేట్ చేయాలి. కారు స్టార్ట్ చేసే ముందు కారు విండోను కొద్దిసేపు తెరిచి ఉంచాలి. ఇలా చేయడం వల్ల మీ కారు ఉష్ణోగ్రత తగ్గుతుంది. దీనివల్ల వేగంగా కూలింగ్ అవుతుంది. ప్రత్యక్ష సూర్యకాంతికి దూరంగా కారును పార్కింగ్ చేయడం: కారును చల్లగా ఉంచడం వల్ల మెరుగ్గా పని చేస్తుంది. మీ కారును ప్రత్యక్ష సూర్యకాంతి నుండి లేదా నీడలో దూరంగా ఉంచడం వల్ల వేడెక్కడం నివారించబడుతుంది. ఏసీ బాగా చల్లబరచడం సులభం అవుతుంది.

ఏసీ కండెన్సర్ శుభ్రంగా ఉంచుకోండి: కారు ఏసీ కండెన్సర్ ప్రయాణిస్తున్న గాలి ప్రవాహంలోకి అదనపు వేడిని విడుదల చేయడం ద్వారా రిఫ్రిజెరాంట్‌ను చల్లబరుస్తుంది. గాలి ప్రవాహ మార్గం ధూళి, శిథిలాలతో మూసుకుపోతుంది. ఫలితంగా కూలింగ్ సామర్థ్యం తగ్గుతుంది. మీ కారు ఏసీ కండెన్సర్‌ను క్రమం తప్పకుండా శుభ్రం చేసుకోవడం చాలా ముఖ్యం. రీసర్క్యులేషన్ మోడ్‌ను ఆన్ చేయండి: కారు ఏసీని కాసేపు ఆన్ చేసిన తర్వాత చల్లని గాలి వచ్చినప్పుడు మీరు రీసర్క్యులేషన్ మోడ్‌ను ఆన్ చేయాలి. రీసర్క్యులేషన్ మోడ్ బయటి గాలిని తీసుకోకుండా, కారు క్యాబిన్‌లో అందుబాటులో ఉన్న గాలిని ఉపయోగించుకునేలా చేస్తుంది. ఈ మోడ్ ఏసీ చాలా కష్టపడకుండా కారును త్వరగా చల్లబరచడానికి సహాయపడుతుంది. మీ కారు ఏసీని క్రమం తప్పకుండా సర్వీసింగ్ చేయించుకోండి: మెరుగైన శీతలీకరణ కోసం మీ కారు ఏసీని సకాలంలో సర్వీసింగ్ చేయించుకోవడం ముఖ్యం. ఇది ఏసీ ఉత్తమ స్థితిలో ఉందని, సరైన కూలింగ్‌ను అందిస్తుందని నిర్ధారిస్తుంది. ఏసీలు ఏడాది పొడవునా ఉపయోగంలో ఉండవు. ఎందుకంటే వర్షాకాలం, చలికాలంలో ఏసీ వాడకం తక్కువగా ఉంటుంది. ఎక్కువగా ఉపయోగించుకునేది కేవలం సమ్మర్‌లోనే. ఉపయోగంలో లేనప్పుడు దుమ్ము లేదా ధూళి పేరుకుపోవచ్చు. మీ ఏసీని సర్వీసింగ్ చేయించుకోవడం వల్ల దాని సామర్థ్యం పెరుగుతుంది. సన్‌షేడ్ ఉపయోగించండి: బయట పార్కింగ్ చేసేటప్పుడు మీ విండ్‌షీల్డ్‌లో రిఫ్లెక్టివ్ సన్‌షేడ్ ఉండటం వల్ల అంతర్గత ఉష్ణోగ్రత పెరుగుదల గణనీయంగా తగ్గుతుంది. ఇది మీ ఏసీ నుండి అవసరమైన కూలింగ్ అందిస్తుంది. తక్కువ సమయంలోనే ఎక్కువ కూలింగ్ అవుతుంది. ఇంజిన్ ఆఫ్ చేసే ముందు ఏసీ ఆఫ్ చేయండి: మీరు మీ గమ్యస్థానానికి చేరుకోవడానికి కొన్ని నిమిషాల ముందు మీ ఏసీని ఆపివేయడం లేదా ఇంజిన్‌ను ఆపివేయడం మంచి అలవాటు. ఇది సిస్టమ్ ఎండిపోయేలా చేస్తుంది. వెంట్లలో బూజు పెరుగుదలను నివారిస్తుంది.

PRINTED, PUBLISHED AND OWNER BY B.JAVEED BASHA Printed at M/S Aliya Publication, #7/235 - A Maniyar Street,Near Main Bazar,Tadipatri -515411,Anantapur District Andra Pradesh, Published at M/S Aliya Publication, #7/235-A Maniyar Street,Near Main Bazar Tadipatri - 515411 ,AnantapurDistrict,Andra Pradesh - 515411 EDITOR B.JAVEED BASHA RNI. NO : APTEL/2022/90211, Cell : 83339 79192 , 83339 75354 , E-mail : akshratimes@gmail.com